**THIPPINENI RAMADASAPPA NAIDU**
Senior Freelance Journalist & Writer
President : Legal Services Rights Protection
Chairman : MASDMSCS Ltd. (Regd No. MSCS/CR/1273/2017)
President : All India Farmers Welfare Association,
(Regd. No. S/233/Dist. South 2017)
President, Modi Fans Association
Former Media Incharge, Andhra Pradesh Bar Council
Former Publicity Member, Telangana Human Rights Commission

# 15/A,3-4-757/22, APHB Building,
Near Raghavendra Swamy Temple,
Barkatpura, Hyderabad.
Telangana - 500 027.
Mobile : 8498055695 (only SMS)
**ramadasappanaidu@gmail.com**
**masdmscs1273@gmail.com**

# కోలా కృష్ణమోహనరావు గురించి ......

హైదరాబాద్
25-10-2022

గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి నమస్కారం.

విషయం : మా ముద్ర కో-ఆపరేటివ్ సొసైటీ పునః ప్రారంభం గురించి ....ఇతరత్రా తాజా సమాచారం వివరాలు...

మహాశయా ! ఇటీవల జరిగిన మునుగోడు అసెంబ్లీ ఎన్నిక నందు తమ టి.ఆర్.ఎస్. పార్టీ విజయం సాధించినందుకు తమను మరోసారి బెస్ట్‌పోల్ మేనేజర్ అంటూ గ్రేట్ లేటెస్ట్ పొలిటికల్ లెజెండ్ అంటూ అభినందించడమైనది. అయితే... ఈ గెలుపు సాంకేతికమైన గెలుపు మాత్రమే. చచ్చి బతికి కేవలం పదివేల ఓట్లతో గట్టెక్కడం పట్ల బాధగా ఉంది. నైతికంగా అక్కడ బి.జె.పి.ది గెలుపు అని చెప్పవచ్చు. ఇంకో కోణంలో చెప్పాలంటే టి.ఆర్.ఎస్. బి.జె.పి.లు రెండూ దొందు దొందే అనే విధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినమాట యదార్ధ సత్యం. ఇక అసలు విషయానికి వస్తే 1999లో కోలా కృష్ణమోహన్‌రావు అనే వ్యక్తి విదేశీ పర్యటనకు వెళ్ళినపుడు ఒక సిటీ నందు బస్టాండు కాంప్లెక్స్‌లో ఇరవైదు వేల రూపాయలు పెట్టి ఓ లాటరీ టికెట్టు కొన్నాడంట. వెంటనే 25 కోట్లు తగిలిందంట. ఈ విషయాన్ని అక్కడి నుంచీనే ఇ-మెయిల్ ద్వారా మన భారతదేశం నందలి మీడియా మేధావులకు తెలియజేశారు. అప్పడప్పడే ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అందుబాటులోకి వస్తుండడంతో ఇ-మెయిల్స్‌ను ప్రముఖ మీడియా సంస్థలు, అతి ముఖ్యమైన ప్రభుత్వ సంస్థలు మాత్రమే ఉపయోగించేవి. ఇ-మెయిల్ ద్వారా వచ్చిన సమాచారం కావడంతో వాస్తవమని భావించి అన్ని ప్రముఖ దినపత్రికలు ఛానెల్స్ పతాక స్థాయిలో ఆ వార్తను ప్రచురించాయి. ఆ తరువాత 2 రోజులకు అతడు చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే స్నేహితులు బంధువులు ఆగర్భ శ్రీమంతుడు, అపర కుబేరుడు అంటూ ఘనంగా స్వాగతం పలికారు. మిత్రులతో, ఇతరులతో ఇన్‌కంటాక్స్, విదేశీ చట్టాల నిబంధనలు తదితర సమస్యలు తీరడానికి రెండు, మూడు నెలలు పడుతుంది. రెండు, మూడు కోట్లు ఇటువంటి వాటికి ఖర్చులు పోను మిగతాది మన చేతికి వస్తుందని చెప్పాడు. 5 కోట్లు పోయినా 20 కోట్లు మిగులుతుంది కదా అని ఆ ఖర్చులకు, ఇతర పార్మాలిటీస్ కు పెట్టుకోండి అని బలవంతంగా అనేకమంది అప్పులు ఇచ్చారు. మూటలతో నోట్ల కట్టలు తెచ్చి ఇంట్లో పడేసిపోయారు. ఇతడు మార్షల్స్ ను రక్షణగా పెట్టుకొని మంచి ఇన్నోవా కారులో హీరోలాగా జనం మధ్య తిరిగాడు. అనేకమంది విలేఖర్లు చిల్లర కాసుల కోసం రకరకాల ఇంటర్వ్యూలు చేశారు. మరీ అతిగా ప్రచారం కల్పించారు. అనేకమందికి దానధర్మాలు చేస్తూ వచ్చారు. ఏకంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పార్టీ ఫండ్ కు విరాళం అంటూ చెక్ ఇచ్చాడు. 5,6 నెలలు అయినా లాటరీ డబ్బు చేతికి రాకపోయే సరికి అప్పులు ఇచ్చిన వారికి అనుమానం వచ్చింది. ఆరా తీయగా ఉత్తుత్తి లాటరీ అని తెలుసుకొని క్రిమినల్ కేసు పెట్టారు. చీటింగ్ కేసు కింద క్రిష్ణమోహన్‌రావును అరెస్ట్ చేశారు. అప్పుడు చంద్రబాబునాయుడు ఇతనిని పరిచయం చేసిన ఉమారెడ్డి వెంకటేశ్వర్లు అనే సీనియర్ తెలుగుదేశం నాయకుణ్ణి మందలించి అతడు ఇచ్చిన విరాళం డబ్బు కోర్టులో డిపాజిట్టు చేయమని ఆదేశాలు జారీ చేశారు. ఈ తరహాలో నా దొంగ సొమ్ము తిన్నవాళ్ళందరూ దొంగలు కదా ! కావున తమ పార్టీ నందలి సుమారు 20మంది ఎం.ఎల్.ఏలు, యం.పి.లు, ఇంచుమించు పదిమంది మంత్రులు నా నుంచి తీసుకొన్న సొమ్మును నాంపల్లి కోర్టు నందు లేదా ఈ కేసు సి.ఐ.డి. విచారణలో ఉన్నందున సి.ఐ.డి. నందు డి.డి.ల రూపంలో డిపాజిట్టు చేయించాలని తమను అభ్యర్థించడమైనది. ఇలాగే సి.ఐ.డి. అధికారుల చేత మా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను, జోనల్ మేనేజర్లను ఇతర అవినీతి మేనేజర్లను వెంటనే అరెస్ట్ చేయించి వారి నుంచి కూడా మా ముద్ర సొమ్ము కక్కించి అమాయక కస్టమర్లకు నిజాయితీ ఉద్యోగులకు అతి తొందరగా ఇప్పించాలని తమను అభ్యర్థించడమైనది. కాగా మా విషయంలో కొంతమంది పోలీసులు ప్రభుత్వ పెద్దల అండదండలతో రౌడీలుగా, గూండాలుగా, దొంగలుగా వ్యవహరించారు. నిజాయితీ అధికారులను నేను విమర్శించడం లేదు. ప్రస్తుత హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అసలైన మగాడు అని చెప్పగలను. మాజీ పోలీస్ కమీషనర్ అంజనీ కుమార్‌ను అధ్వానపు కుమార్‌గా భావించడమైనది. కాచిగూడ నందు సి.ఐ.గా పనిచేసిన హబీబుల్లాఖాన్‌ను తాలిబన్ల ఖాన్‌గా ఘాటుగా విమర్శించడమైనది. నల్లకుంట సి.ఐ. మొగిలిచెర్ల రవిని దొంగ రవిగా, ముచ్చురవిగా ఇంకా పచ్చిగా చెప్పాలంటే ఆడంగిలోనిగా ఛీ..కొట్టడమైనది. ఎందుకంటే మా మహిళ ఉద్యోగులను ఉదయం 11 గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారుజామున 5 గంటల వరకు నిర్బంధించారు. వీడు మగాడైతే నేను విచారణ సమయంలో నేను ఇచ్చిన ఆధారాల ప్రకారం ఎం.ఎల్.ఏ. జయపాల్‌యాదవ్‌ను, వారి కుమార్తెను, మానవహక్కుల కమీషన్ ఛైర్మన్ చంద్రయ్యను, మెంబర్ ఆనందరావును, రిటైర్డ్ హైకోర్ట్ జడ్జి, జస్టిస్ బి. చంద్రకుమార్‌ల వంటి ఇతర ప్రముఖులను ప్రశ్నించవచ్చు కదా! అంత మగతనం ఈ వెధవకు లేదు. తాజాగా ఒక స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాకు ఫోన్ చేసినందున కొన్ని ఆధారాలను అతనికి సమర్పించబోతున్నాను. అతని ద్వారా, స్పెషల్ బ్రాంచ్ ఉన్నతాధికారుల ద్వారా మీ దృష్టికి నేరుగా వస్తాయని ఆశతో...ఎదురుచూస్తూ, అమాయకులకు న్యాయం జరగాలని భావిస్తున్నాను.

నోట్ : మా ముద్ర సొసైటీ గురించి సి.ఐ.డి.లో విచారణ ప్రారంభం అయిన 2 రోజులకే నిజాయితీ అధికారి డి.జి. గోవింద్ సింగ్ కారు రాజస్థాన్‌లో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో గోవింద్ సింగ్ గారి శ్రీమతి మరణించారు. ఇది పక్కా కుట్ర అని ఘంటాపథంగా చెప్పడమైనది. దీని మీద కూడా తమరు ఓ సిట్ ను ఏర్పాటు చేయాలని అభ్యర్థించడమైనది.

భవదీయ

T. R. Naidu

**తిప్పినేని రామదాసప్పనాయుడు**